# కరోనాపై భారత్ పోరాటం అద్భుతం

న్యూఢిల్లీ,ఏప్రిల్14కరోనాను నియంత్రించేందుకు భారత్ చేస్తున్న పోరాటం అద్భుతమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రశంసించింది. దేశంలో కరోనా విస్తరించకుండా భారత ప్రభుత్వం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొంటున్నదని ఆరోగ్య సంస్థ సౌత్ ఈస్ట్ ఆసియా రీజనల్ డైరెక్టర్ పూనం కేత్రపాల్‌సింగ్ అన్నారు. భారత చర్యల ఫలితాల గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుంది. కానీ ఆరువారాల లాక్‌డౌన్‌తోపాటు సామాజిక దూరం, వైద్యసేవల విస్తరణ, రోగులకు ఐసోలేషన్, రోగులను గుర్తించటంలో చూపుతున్న వేగం వల్ల వైరస్ వ్యాప్తి అరికట్టడం సాధ్యమవుతుంది' అని పూనం పేర్కొన్నారు.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 15-4-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 223 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# మే3 వరకు లాక్‌డౌన్ పొడిగింపు

**మరో 19 రోజుల పాటు లాక్‌డౌన్‌లోనే దేశం**
**దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ విస్తరిస్తున్న వేళ పొడిగింపు**
**కరోనాపై పోరులో ప్రజలు సైనికుల్లా పనిచేస్తున్నారు**
**ఆంక్షల కారణంగానే ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం బెటర్‌గా ఉన్నాం**
**ప్రజల ప్రాణాలే ముఖ్యం..ఇంటిపట్టున ఉండి ఆరోగ్యం పెంచుకోండి**
**కరోనా ముప్పునుంచి బయటపడేందుకు సప్తసూత్రాలు**
**ఏప్రిల్ 20 తరవాత సడలింపులకు అవకాశం**
**దేశంలో ఆహార, మందుల నిల్వలకు కొదవ లేదు**
**ఇంట్లోనే ఉంటూ ఇతరుల ఆకలి తీర్చండి**
**ఎవరి ఉద్యోగాలను కూడా తొలగించరాదు**
**జాతిని ఉద్దేశించి ప్రసంగించి ప్రధాని మోడీ**



మంగళవారం ఉదయం జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ పొడిగింపుపై అందరూ ఊహించినట్టే జరిగింది. కొవిడ్–19ను కట్టడి చేసేందుకు లాక్‌డౌన్ పొడిగించాలంటూ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన డిమాండ్‌ను కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. మే 3 వరకు లాక్‌డౌన్ పొడిగిస్తున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రకటించారు. దీంతో మరో 19 రోజుల పాటు దేశం లాక్‌డౌన్‌లోనే కొనసాగనుంది. అలాగే సప్త సూత్రాలను వెల్లడించి వాటిన ఇపాటించాలన్నారు. ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు ప్రకటించారు. దీంతో అంతా ఊహించినట్లుగానే మే 3వ తేది వరకు లాక్‌డౌన్‌ను పొడిగిస్తున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇప్పటి వరకు దేశ ప్రజలు లాక్‌డౌన్ అమలు కోసం సహకరించినందుకు శిరసు వంచి నమస్కరిస్తున్నానంటూ ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇదే సందర్భంలో పేదలకు అన్నం పెట్టి ఆదరించాలని, ఎవరిని కూడా ఉద్యోగాల నుంచి తొలగించవద్దని కీలక సూచన చేశారు. ఎవరు కూడా ఆకలితో అలమటించకుండా ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఆహార, మందుల నిల్వలకు కొదవ లేదన్నారు. కరోనా వైరస్ దేశ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోన్న వేళ లాక్‌డౌన్ కష్టాలు తట్టుకుని ప్రతిఒక్కరూ దేశాన్ని కాపాడుకుంటున్నారు. దేశ ప్రజలు ఎన్నికష్టాలు ఎదుర్కొంటున్నారో నేను అర్థం చేసుకోగలను. దేశం కోసం ప్రజలు సైనికుల్లా పనిచేస్తున్నారు. కరోనాపై పోరాటానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. కరోనాపై భారత్ బలంగా పోరాడుతోంది. ప్రజలు ఎన్నో కష్టాలు పడి భారత్‌ను రక్షించారు. కరోనాపై పోరాటంలో దేశం మొత్తం ఒక్కతాటిపై ఉంది. అందుకు దేశ ప్రజలకు ధన్యవాదాలని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు విధించిన లాక్‌డౌన్ కారణంగా ప్రపంచ దేశాలతో పోలస్తే మనం ఎంతో ముందున్నామని అన్నారు. అలాగే ప్రజలు సుశిక్షితులైన సైనికుల్లా నిలబడడం వల్లనే కరోనాపై విజం సాధిస్తున్నామని తెలిపారు. 14వతేదీతో లాక్‌డౌన్ ముగుస్తున్న దశలో ప్రధాని మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో ఏప్రిల్ 20వరకు లాక్‌డౌన్‌ను మరింత కఠినతరం చేయనున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 20 వరకు దేశంలో పరిస్థితులను నిశితంగా పరిశీలన చేస్తామని చెప్పారు. కరోనా హాట్‌స్పాట్‌లు కానీ ప్రాంతాలతో షరతులతో కూడిన సడలింపు ఉంటుందన్నారు. కరోనా కేసులు తగ్గితేనే సడలింపు ఉంటుందని స్పష్టం చేశారు. హాట్‌స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నట్టు చెప్పారు. లాక్‌డౌన్‌కు సంబంధించి పూర్తి గైడ్‌లైన్స్ బుధవారం విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు లాక్‌డౌన్‌ను బాధ్యతగా పాటించాలని కోరారు. కరోనాపై పోరాటంలో భారత్ ముందుకు వెళ్తుందన్నారు. దేశ ప్రజల త్యాగం వల్లే భారత్‌లో కరోనా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. నేటితో తొలిదశ లాక్‌డౌన్ గడువు పూర్తయింది. ప్రజలు సైనికుల్లా వారి కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. దేశ ప్రజల త్యాగం వల్లే భారత్‌లో కరోనా నియంత్రణలో ఉంది. ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ దేశాన్ని కాపాడుతున్నారు. కొందరికి ఆకలి కష్టాలు ఉండొచ్చు, కొందరికి ప్రయాణాల కష్టాలు ఉండొచ్చు..మరికొందరికి కుటుంబాలతో దూరంగా ఉన్నామన్న బాధా ఉండవచ్చు... కానీ దేశం కోసం అన్ని సహిస్తున్నారు. మీకు దేశం వందనం చేస్తుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పిస్తున్నారు. కరోనాపై పోరులో మన రాజ్యాంగంలోని ప్రబలమైన సామూహిక శక్తిని ప్రదర్శించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించాం. వాస్తవానికి దేశంలో ఇప్పుడు పండుగలు ఎక్కువగా జరుగుతాయి. అనేక రాష్ట్రాల్లో పండగలతో కొత్త ఏడాది ప్రారంభమైంది. పండగలు ఉన్నా ప్రజలు ఇళ్లలోనే ఉంటూ తమను తాము నియంత్రించుకుంటున్నారు. మీరు మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. నేడు దేశంలో కరోనా మహమ్మారి నియంత్రణ కోసం ఓ పోరాటం జరుగుతుంది. చాలా దేశాల కంటే ముందే భారత్‌లో ఏయిర్‌పోర్ట్‌లలో విదేశాల నుంచి వచ్చేవారికి స్క్రీనింగ్ చేయడం ప్రారంభించాం.దేశంలో ఒక్క కేసు నమోదు కాక ముందే కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించామని అన్నారు. ఈ దశలో మరింత విస్తరించకుండా దానిని తరిమి వేసేందుకు మే 3వ తేదీ వరకు లాక్‌డౌన్ పొడగిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. మే 3వ తేదీ వరకు ఇండ్లలో నుంచి ఎవరూ బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. అందరూ సహకరించాలని కోరారు. కరోనాపై భారత్ యుద్ధం బలంగా కొనసాగుతుంది. కష్టమైనా, నష్టమైనా దేశం కోసం ప్రజలు నిలబడ్డారు. దేశం కోసం వాళ్ల కర్తవ్యన్ని నిర్వహిస్తున్నారు. రాజ్యాంగంలో వుయ్ ద పీపుల్ ఆఫ్ ఇండియా అన్న పదానికి ప్రజలు సంపూర్ణ నిదర్శనంగా నిలుస్తున్నారు. అంబేద్కర్ చెప్పిన మాటలు మనకు నిరంతరం ప్రేరణ ఇస్తున్నాయి. ప్రజలు ఒక్కతాటిపై నిలబడి పరస్పరం సహకరించుకోవడమే అంబెద్కర్‌కు ఇచ్చే నివాళి అన్నారు. లాక్‌డౌన్ నిబంధనల ఉండగానే ఉగాధి నుంచి విశూ వరకు పండుగలు జరుపుకున్నాం. భారత్ అంటేనే భిన్న మతాలు, సంస్కృతులు, ఉత్సవాలు. లాక్‌డౌన్ నేపథ్యంలో అందరూ పండగలు నిరాడంబరంగా నిర్వహించుకున్నారు. కరోనా వ్యాప్తి జరగకుండా ప్రజలంతా ఒక్కటై నిలబడి పోరాడుతున్నారు. సమస్య మన దృష్టికి రాగానే వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. కరోనాను వీలైనంత త్వరగా కట్టడి చేసేందుకు అన్ని మార్గాలను అమలు పరిచాం. అతలాకుతలమవుతున్న అగ్రరాజ్యాలతో పోలిస్తే భారత్ ఎంతో కొంత మంచి స్థితిలో ఉంది. ఈ సందర్భంగా పోల్చడం సరికానప్పటికీ మన స్థితిని మనం అంచనా వేసుకోవాలి. యూరప్, అమెరికాలో వేల మంది మృత్యువాత పడుతున్నారు. అంది ఎంతో భాధ కలిగించే విషయం. లాక్‌డౌన్ నిబంధనలు నిక్కచ్చిగా అమలు చేయగలకపోతే వాస్తవ పరిస్థితిని అంచనా వేయలేమన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించిన ఆయన... భారత ప్రజలంతా సామూహిక బలాన్ని ప్రదర్శించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని వ్యాఖ్యానించారు.

# కేంద్రా రాష్ట్రాల మధ్య నిరంతర పర్యవేక్షణ

**రైతులకు ఇబ్బంది లుకుండా చర్యలు**
**ఒక్క హాట్‌స్పాట్ పెరగకుండా చూసుకోవాలి**
**ఏప్రిల్ 20 తరవాత అత్యవసర సేవలకు అనుమతులు**
**కేసులు పెరిగితే వాటిని కూడా వెనక్కి తీసుకుంటాం**
**ప్రసంగంలో స్పష్టం చేసిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్రాలు చర్యలు తీసుకుంటాయని జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఆహార వస్తువులు, ప్రాసెసింగ్ యూనిట్లు, మందులు, ఔషదాల సప్లయ్‌ని నిరంతరం పర్యవేక్షిస్తుంటాం. రెండోదశ పరీక్షలో మనం ద్విగుణీకృతంగా పనిచేయాలన్నారు. దేశంలో హాట్‌స్పాట్‌లు పెరగకుండా చూసుకోవాలి. ప్రతీ ప్రాంతం, ప్రతీ రాష్ట్రం కరోనా నుంచి కాపాడుకోవడానికి మరింత కఠినంగా వ్యవహరించాలి. లాక్‌డౌన్ అమలు విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర సంప్రదింపులు, సహకారం ఉంటుందన్నారు.

ఏప్రిల్ 20వ తేదీ నంపచి అత్యవసర విషయాలకు అనుమతులు ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ముందు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకుంటామని కూడా పేర్కొన్నారు. ఇప్పుడు ఎలాంటి నిర్లక్ష్యం వహించే పరిస్థితి లేదు. మే 3వ తేదీ వరకు ప్రతీ పౌరుడు సహకరించాలి. ఒక్కరు కూడా కొత్తగా కరోనా బారిన పడకూడదన్నదే లక్ష్యం. గరీబ్ కల్యాణ్ యోజన కింద తగినంత సాయం అందిస్తున్నాం. అహార వస్తువులు మందులు, ఔషదాల సప్లయ్ చైన్‌ను నిరంతరం పర్యవేక్షిస్తుంటాం. నిత్యవసరాల సప్లయ్ చైన్‌కు ఎలాంటి అవరోధం కలగకుండా చర్యలు తీసుంటాం. దేశంలో పేదలు, కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని తెలిపారు. అయినా ప్రజల ప్రాణాలు ముఖ్యమన్నారు. ఏ ఒక్కరి ప్రాణం పోకుండా కాపాడుకోవడమే ప్రస్తుతం మనముందున్న లక్ష్యమని అన్నారు.

# ఆరోగ్య రక్షణకు సప్తపది

**ఏడుసూత్రాలతో కరోనాపై విజయం సాధించాలి**
**ప్రధాని మోడీ ప్రకటన**

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): యావత్ ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్(కోవిడ్–19)పై విజయం సాధించేందుకు ప్రతి భారతీయుడు పాటించాల్సిన ఏడు ముఖ్యమైన సూత్రాలను ప్రధాని మోదీ సూచించారు. మంగళవారం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కరోనా వ్యాప్తిని అరికట్టేందకు విధించిన లాక్‌డౌన్‌ను మే 3వ తేదీ వరకూ పొడిస్తున్నామని ప్రకటించారు. ప్రస్తుతం ప్రజలు పాటిస్తున్న నిబంధనలు అన్ని అప్పటివరకూ కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అయితే తన ప్రసంగాన్ని ముగించే ముందు ప్రతీ భారతీయుడు పాటించాల్సిన ఏడు సూత్రాలను ప్రధాని మోదీ సూచించారు.

1.ఎవరికి వారు తమ ఇంట్లో ఉన్న వృద్ధులను జాగ్రత్తగా చూసుకొండి. ముఖ్యంగా అంతుకు ముందే ఏదైనా అరోగ్య సమస్య ఉన్న వాళ్ల విషయంలో ఇంకా శ్రద్ధగా ఉండాలి. వాళ్లకి కరోనా సోకకుండా కాపాడుకోవాలి.

2.లాక్‌డౌన్ మరియు వ్యక్తిగత దూరానికి సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలి. ఇంట్లో తయారు చేసిన మాస్కులను ఉపయోగించాలన్నారు.

3.మీ రోగ నిరోధక శక్తి పెంచుకొందుకు ఆరోగ్యశాఖ ఇచ్చిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఆయుష్ శాక సూచనల మేరకు నడుచుకోవాలన్నారు.

4.కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు అందరు 'అరోగ్య సేతు' యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. మీకు తెలిసిన వాళ్లని కూడా డౌన్‌లోడ్ చేసుకోమని సూచించండి.

5.మీకు సాధ్యమైనంత వరకు.. పేదలకు సహాయం చేయండి. వాళ్ల ఆకలి కష్టాలు తీర్చే ప్రయత్నం చేయండి.

6.మీకు పని చేస్తున్న చోట.. మీ తోటి ఉద్యోగుల పట్ల కరుణ, దయ చూపించండి. ఏ కంపెనీ కూడా తమ ఉద్యోగులను విధుల నుంచి తొలగించవద్దన్నారు.

7.దేశవ్యాప్తంగా కరోనాపై పోరాటం చేస్తున్న యోధులు డాక్టర్లు, నర్సులు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులను గౌరవించండని అని మోదీ తెలిపారు. ఈ ఏడు సూత్రలులను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపిన ఆయన.. ఈ సప్తపది విజయాన్ని అందించే మార్గం అని అన్నారు. విజయం సాధించేందుకు మనం నిష్టగా చేయాల్సిన పనులు ఇవి అని పేర్కొన్నారు. లాక్‌డౌన్ ముగిసేవరకూ ప్రభుత్వం విధించిన నిబంధనలకు నిష్టగా పాటించాలని చెప్పి.. ఆయన తన ప్రసంగాన్ని ముగించారు

# పేదల ఖాతాల్లో 1500 జమకు ప్రభుత్వం హామీ

## ట్వీట్‌తో రుజువు చేసిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ప్రపంచ దేశాలను వణికిస్తుంది కరోనా మహమ్మారి . ఇప్పటికే దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ 10,455 కేసులు నమోదు కావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రాలను లాక్ డౌన్ చేసి ప్రజలకు కావలసిన మౌలిక అవసరాలను తీర్చే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో నిరుపేదలకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా లాక్ డౌన్ ప్రకటించిన నేపథ్యంలో నిరుపేదలైన వారి కోసం తెలంగాణా ప్రభుత్వం ఉచిత రేషన్ ఇస్తామని, అలాగే 1500 రూపాయలు నగదు ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే రేషన్ అందిస్తున్న తెలంగాణా ప్రభుత్వం ఆర్థిక సాయం కూడా అందించనుంది. ఇక ఇప్పటికే పనులు లేక, ఇబ్బంది పడుతున్న పేదలు తెలంగాణా ప్రభుత్వం అందించే సాయం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇక ప్రభుత్వం అందించే 1500 రూపాయల సాయం విషయంలో కేటీఆర్ తెలంగాణాలోని నిరుపేద ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. తక్కువ ఆదాయం గల తెల్ల రేషన్ కార్డు ఉన్నవారి బ్యాంకు ఖాతాల్లో రూ.1500 జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేసారు. ఆ ట్వీట్ లో 'గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులకి లింక్ అయి ఉన్నటువంటి 74లక్షల పైగా బ్యాంక్ ఖాతాల్లో నేడు 1500 జమ అవుతాయి' అని రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో పేర్కొన్నారు. దీనికోసం ప్రభుత్వం మొత్తం రూ. 1,112 కోట్లను ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్టు తెలిపారు. కరోనా ప్రభావంతో లాక్ డౌన్ కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందని పేర్కొన్న సీఎం కేసీఆర్ లాక్ డౌన్ కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జీతంలో సగం ఇప్పుడు ఇస్తామని తెలిపారు. కానీ నిరుపేదల ఆకలి బాధలు తీర్చటానికి శాయశక్తులా పని చేస్తామని పేర్కొన్నారు .




హైదరాబాద్‌లో కరోనా విజృంభణ నేపథ్యంలో ప్రగతి భవన్‌లో సమీక్షించిన మంత్రులు ఈటెల రాజేందర్,కెటిఆర్. చిత్రంలో సిఎస్ సోమేశ్ కుమార్,డిజిపి మహేందర్ రెడ్డి

## చరిత్రలో నేటినిజం



కం॥ సైకతము గ్రుమ్మెడి శిలాన
"సైకత శిల్పములు" జేసి చిత్రగనిషిల్పాలిన
సైతాన్న "సుదర్శను"నకు....
సై... కరములు మోడ్చుచుంటి నగవరికి ధరాలిన్!!

(ఏప్రిల్ 15 సైకత శిల్పిసుదర్శన్ పట్నాయక్ జననం)

–రాధశ్రీ
సెల్: 9494481210



# మరో 33 లక్షల కరోనా టెస్టింగ్ కిట్లకు ఆర్డర్: ఐసీఎంఆర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: కరోనా టెస్టులకు సంబంధించిన ఆర్టీ–వీసీఆర్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని, దేశంలో ఇప్పటికే ఆరు వారాలకు సరిపోను టెస్టింగ్ కిట్లు ఉన్నాయని ఐసీఎంఆర్ వెల్లడించింది. అధనంగా 33 లక్షల ఆర్టీ–పీసీఆర్ కిట్లు, 37 లక్షల ర్యాపిడ్ కిట్స్ కోసం ఆర్డర్ చేస్తున్నామని భారత వైద్యవిధాన మండలి (ఐసీఎంఆర్)కి చెందిన అధికారి రమణ్ ఆర్ గంగాఖేద్కర్ తెలిపారు.

ఇవి తొందర్లోనే మనకు అందుతాయని ఆయన వెల్లడించారు. సోమవారం వరకు దేశవ్యాప్తంగా 2,31,902 కరోనా పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

# ప్రధాని ప్రసంగం కోసం ప్రజల ఎదురుచూపు

**టీవీలకు అతుక్కు పోయిన జనం**

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ లాక్‌డౌన్ పొడిగింపుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం ఉదయం 10గంటలకు చేసిన ప్రసంగం వినేందుకు దేశవ్యాప్తంగా ప్రజలు టీవీలు, రేడియోలకు అతుక్కుపోయారు. ప్రధాని మోదీ చేసే కీలక ప్రకటన కోసం కోట్లాదిమంది ప్రజలు ఉదయం నుంచే ఆసక్తిగా ఎదురు చూశారు. లాక్‌డౌన్ ముగుస్తున్నందున ఎలాంటి సందేశం ఇస్తారో అని ఆసక్తిగా చూశారు. జాతినుద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగంలో మొదట అంబేద్కర్ గురించి ప్రస్థావించారు. ప్రధాని మోదీ ముఖానికి ఎరుపురంగు టవల్ చుట్టుకొని వచ్చి ప్రజలకు అభివందనం చేసి ప్రసంగాన్ని ప్రారంభించారు. దేశంలో ఒక్క కరోనా రోగి లేనప్పుడు కూడా కరోనా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులను పరీక్షించడం ప్రారంభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో మే 3వతేదీ వరకు లాక్ డౌన్ ను పొడిగిస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. కరోనా వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. దేశంలో ప్రజల ఆరోగ్యానికి మించిన నిర్ణయం మరోటి లేదన్నారు. ఏ ఒక్కరు కూడా కరోనా బారిన పడి మరణించరాన్నారు. దీనిని దేశం తట్టుకోజాలదన్నారు. మనమంతా ఆరోగ్యంగా ఉండడం కన్నా ఆర్థిక సమస్య ముఖ్యం కాదన్నారు.

# లాక్‌డౌన్ సడలింపులపై మార్గదర్శకాలు

## –నేడు విడుదల చేస్తామన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): వచ్చే నెల 3 వరకు లాక్‌డౌన్ పొడిగిస్తున్నట్టు ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. లాక్‌డౌన్ నిబంధనలపై పూర్తిస్థాయి మార్గదర్శకాలను బుధవారం విడుదల చేస్తామని పేర్కొన్నారు. లాక్‌డౌన్ మార్గదర్శకాలను రూపొందిస్తున్న సందర్భంగా పేద ప్రజలు, దినసరి కూలీల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. జాతినుద్దేశించిన ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఈ మేరకు వెల్లడించారు. రబీ పంటలను సమకూర్చునే అంశం కూడా పరిశీలనలో ఉందని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. కరోనా ప్రభావం అంతగా లేని ప్రాంతాల్లో ఈ నెల 20 నుంచి కొన్ని సడలింపులు ఇవ్వనున్నట్టు మోదీ వెల్లడించారు. వ్యాపార సంస్థలు, ప్రయివేటు సంస్థలు తమ ఉద్యోగులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగులను తొలగించవద్దని అభ్యర్థించారు. కరోనాపై పోరాడుతున్న వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య, పోలీసు సిబ్బందిని గౌరవించాలని ప్రధాని కోరారు.

# రాష్ట్రాల సూచనలకు భిన్నంగా 3 వరకు లాక్‌డౌన్

**30వరకు పొడిగించాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వాలు**
**వరుస సెలవుల కారణంగానే 3వరకు పొడిగింపు నిర్ణయం**

హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌ను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు అన్ని రాష్ట్రాలు పకడ్బందీ చర్యలు తీసుకున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాక్‌డౌన్ పొడిగించకపోతే కరోనా మహమ్మారి విజృంభించే అవకాశం ఉందని ఆయా రాష్ట్రాలు ఏప్రిల్ 30వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను పొడిగించాయి. కరోనా పరిస్థితులు, లాక్‌డౌన్ పొడిగింపు వంటి అంశాలపై చర్చించేందుకు రెండు రోజుల క్రితం ప్రధాని మోదీ రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విషయం విదితమే. ఇందులోనే అనేకులు లాక్‌డౌన్ పొడించాలన్న ప్రతిపాదనుల చేశారు. ఏప్రిల్ 30 వరకు లాక్‌డౌన్ పొడిగించాలని ఆయా రాష్ట్రాల సీఎంలు కేంద్రాన్ని కోరాయి. అలాగే అంతకు ముందే తెలంగాణలో 30 వరకు లాక్‌డౌన్ పొడిస్తున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. పంజాబ్, మహారాష్ట్ర, ఒడిషా, తదితర రాష్ట్రాలు కూడా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు మోదీ జాతిని ఉద్దేశించి చేసే ప్రసంగంలో ఏప్రిల్ 30 వరకు లాక్‌డౌన్ పొడిగింపుపై ప్రకటన చేస్తారని అందరూ భావించారు. కానీ మోదీ అనుహ్యంగా మే 3వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను పొడిగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. మరి రాష్ట్రాలు ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తే.. కేంద్రం మరో మూడు రోజులు ఎందుకు పొడిగించాల్సి వచ్చిందని అందరూ ఆలోచిస్తున్న విషయం. అయితే ఇక్కడేం పెద్ద విషయమేమి లేదు. ఏప్రిల్ 30వ తేదీ వరకు అన్ని రాష్ట్రాలు లాక్‌డౌన్‌ను పొడిగించాయి. ఇక మే 1వ తేదీన మేడేసెలవు, 2వ తేదీన శనివారం, 3వ తేదీన ఆదివారం వస్తుంది. ఈ మూడు రోజులు వరుస సెలవులు వచ్చాయి. కాబట్టి ప్రధాని మోదీ మే 3వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను పొడిగించారని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఒక వేళ లాక్‌డౌన్‌ను 30వ తేదీన ఎత్తేస్తే.. ఆ తర్వాత వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. దీంతో ఇన్ని రోజులు నివాసాలకే పరిమితమైన ప్రజలు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉంది. దీని వల్ల కూడా సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున కేంద్రం మే 3వ తేదీ వరకు లాక్‌డౌన్‌ను పొడిగించినట్లు సమాచారం. మొత్తంగా 3 తరవాత కూడా పరిస్థితిని సమీక్షించే అవకాశం లేకపోలేదు.

# నేపాల్‌లో ఏప్రిల్ 27 వరకు లాక్‌డౌన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: ప్రాణాంతక కరోనా మహమ్మారిని కట్టడి చేయడానికి నేపాల్ ప్రభుత్వం లాక్‌డౌన్‌ను ఏప్రిల్ 27 వరకు పొడిగించింది. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దేశంలో కొవిడ్–19 కట్టడిపై అధ్యయనం కోసం ఇటీవల నేపాల్ సర్కారు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేయగా.. ప్రస్తుత పరిస్థితుల్లో లాక్‌డౌన్‌ను పొడిగించడమే ఉత్తమమని ఆ కమిటీ సూచించింది.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం లాక్‌డౌన్‌ను మరో రెండు వారాలు పొడిగించింది. నేపాల్‌లో మార్చి 24 నుంచి లాక్‌డౌన్ కొనసాగుతున్నది. బుధవారం అర్ధరాత్రితో 21 రోజుల లాక్‌డౌన్ ముగియనున్న నేపథ్యంలో.. మరోసారి లాక్‌డౌన్‌ను పొడిగించారు. కాగా, నేపాల్‌లో ఇప్పటివరకు 16 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

# ప్రజల రక్షణ కోసమే లాక్‌డౌన్ లక్ష్మణరేఖ

### ప్రజలంలతా ఇంటికే పరిమితం కావాలి
### తగినన్ని ఆహార, ఔషధ న ఇల్వలు ఉన్నాయి
### పేదవారిని పెద్దమనసుతో ఆదుకోవాలి
### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని వణికిస్తోన్న కరోనా మహమ్మారి బారి నుంచి దేశ ప్రజలను రక్షించడానికే ప్రధాని మోదీ మరికొన్ని రోజులపాటు లాక్‌డౌన్‌ను పొడగించారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ప్రజల రోణకు కఠిన నిర్ణయం తీసుకోక తప్పడం లేదన్నారు. దీనిని అర్థం చేసుకుని అందరూ ఇంటికే పరిమితం కావాలన్నారు. ఇకపోతే లాక్‌డౌన్ కొనసాగినన్ని రోజులకు సరిపడా నిత్యావసరాలు, ఔషధాలు దేశంలో అందుబాటులో ఉన్నాయని, అందువల్ల ప్రజలు ఎవరూ ఆందోళనకు గురికావద్దని ఆయన సూచించారు. అయితే లాక్‌డౌన్ సమయంలో కొంతమంది పేదలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనన్న హోంమంత్రి.. దేశంలోని ధనవంతులందరూ తమ సమీపంలో ఉండే పేదవారికి సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ ఆపత్కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి సహకరిస్తున్న విధానం ప్రశంసనీయమని అమిత్ షా పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని, సమన్వయాన్ని కొనసాగిస్తూ లాక్‌డౌన్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలు ఇస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. కరోనా మహమ్మారిపై చేస్తున్న పోరాటంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసుల సహకారం ఎంతో అద్భుతమని హోంమంత్రి ప్రశంసించారు. లాక్‌డౌన్ పొడగింపుతో దేశంలోని ప్రజలెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని అమిత్‌షా భరోసా కల్పించారు. దేశంలో సరిపోయేంత నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు, మందులు అందుబాటులోనే ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన మంగళవారం ట్వీట్ చేశారు.

సంపన్న ప్రజలు ముందుకు వచ్చి దేశంలోని పేదలకు సాయం చేయాల్సిన అవసరం వచ్చిందని, ముందుకు వచ్చి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లాక్‌డౌన్ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం రాష్ట్రాలతో చర్చిస్తూ, సమన్వయం చేస్తూనే ఉందని, అయినా సరే, సమన్వయాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. లాక్‌డౌన్ పొడగింపుతో ప్రజలందరూ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా పోలీసులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిర్వర్తిస్తున్నారని, వారి నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందుతున్నారని అమిత్‌షా పేర్కొన్నారు.త

# నేడు ప్రధాని నివాసంలో కేబినెట్ భేటీ

### కీలక అంశాలపై చర్చించనున్న మంత్రులు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో బుధవారం కేంద్ర క్యాబినెట్ భేటీ కానుంది. సాయంత్రం ఢిల్లీలోని 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్నప్రధాని ఇంట్లో కేంద్రమంత్రులు సమావేశం కానున్నారు. కరోనా మహమ్మారిని కట్టడి చేయడం కోసం మార్చి 24 విధించిన 21 రోజుల లాక్‌డౌన్‌ను కేంద్రం మరో 19 రోజులు అంటే మే 3 వరకు పొడిగించిన నేపథ్యంలో.. జరుగబోయే కేంద్ర మంత్రివర్గ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలో కరోనా విస్తరిస్తున్న తీరు, దానికి అడ్డుకట్ట వేయడానికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

అదేవిధంగా లాక్‌డౌన్ పొడిగింపు, దాని కారణంగా వివిధ రంగాలపై పడుతున్న ప్రభావం మొదలైన అంశాలపై కూడా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నట్టు తెలిసింది. దీనికితోడు లాక్‌డౌన్ సడలింపు అంవ్యూలపఐ మార్గదర్శకాలు విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. అలాగే ఆర్థిక అంశాలు కూడా కేబినేట్ చర్చించనుంది. వివిధ రంగాలకు ఇచ్చే చేయూత,వ్యవసాయరంగాన్ఇన ఆదుకునే అంవాలపై చర్చిస్తారని తెలుస్తోంది.

# దేశప్రజలంతా ధైర్యంగా ఉండాలి

### వీడియో విడుదల చేసిన సోనియా

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ప్రధాని మోదీ దేశాన్ని ఉద్దేశించి మాట్లాడటానికి కొన్ని గంటల ముందు సోనియా గాంధీ తన ట్విట్టర్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. లాక్‌డౌన్ నేపథ్యంలో దేశ ప్రజలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని ఆమె అన్నారు. శాంతి, ధైర్యంతో ప్రజలు ఉండాలన్నారు. మీరు మీ ఇండ్లల్లోనే ఉండండి. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోండి. అత్యవసరమైతేనే బయటకు రండి. మాస్క్‌ను ధరించండి. కరోనా సంకట స్థితి నుంచి బయటకు వచ్చేందుకు దేశభక్తి, త్యాగాన్ని చూపాలన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో.. ఫ్యామిలీ సభ్యుల త్యాగాలను మరవలేమన్నారు. డాక్టర్లు, సమాజ సేవ చేసేవారికి, పోలీసులు, సఫాయి కార్మికులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అయితే కాంగ్రెస్ నేత సోనియా తన ట్విట్టర్‌లో వీడియోను .. మోదీ ప్రసంగానికి కొన్ని గంటల ముందు రిలీజ్ చేయడాన్ని బీజేపి తప్పుపట్టినట్లు తెలుస్తోంది. కోవిడ్19పై పోరాటం చేసేందుకు తాము ముందుంటామని సోనియా అన్నారు. అయితే ఈ నేపథ్యంలో బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ఓ ట్వీట్ చేశారు. థ్యాంక్యూ సోనియా గాంధీ గారు, మీ ఆరోగ్యం జాగ్రత్త అంటూ నడ్డా తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దేశమంతా ఐక్యంగా ఉండాల్సిన సమయంలో.. సోనియా రాజకీయం చేస్తున్నదని గతంలో నడ్డా ఆరోపించారు. ఇప్పుడు కూడా మోదీ ప్రకటనకు ముందు సోనియా వీడియో రిలీజ్ చేయడాన్ని బీజేపీ వర్గాలు తప్పుపడుతున్నట్లు తెలుస్తోంది.

# ధాన్యం అమ్మకాల్లో సామాజిక దూరం తప్పనిసరి

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
### చిన్న వంగర కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంయమనం పాటించాలని చెప్పారు. కరోనావైరస్ వ్యాప్తి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు. జిల్లాలోని వంగరలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు సామాజిక దూరం పాటించాలని అన్నారు. మహమ్మారి కరోనాను అడ్డుకోవాలంటే ఇదొక్కటే మార్గమని అన్నారు. రైతులు ఉత్పత్తుల విషయంలో ఆందోళన పడవద్దని ప్రభుత్వం చివరిగింజ వరకూ కొనుగోలుచేస్తుందని హామీ ఇచ్చారు. కరోనా తాజా పరిస్థితులు, ధాన్యం, మొక్కజొన్న దిగుబడులపై కూడా మంత్రి ఎర్రబెల్లి రైతులను అడిగి తెలుసుకున్నారు. అయితే రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కరోనా నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులుతమ పంట కొనుగోలు కోసం ఇచ్చిన కూపన్లను తీసుకుని ఆ సమయంలోనే రావాలని అన్నారు. కరోనా వైరస్ నిర్మూలన జరిగే వరకు ప్రజలు పూర్తి లాక్‌డౌన్ పాటించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలనా విజ్ఞప్తిచేశారు. కూలీలను రైతులతో అనుసంధానం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కూలీలతో రైతాంగానికి తప్పనిసరి పనులంటాయి. కేంద్రం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. అలాగే రైతుల నుంచి కొనుగోలుచేస్తున్న ధాన్యం, మొక్కజొన్నలకు మూడు రోజుల్లోనే బిల్లులు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆఖరి గింజ వరకు ప్రభుత్వం రైతుల పంటలను కొనుగోలు చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు. కొనుగోలుచేసిన ధాన్యాన్ని వ్యయ ప్రయాసాలకోర్చి నిల్వచేస్తున్నామని అన్నారు. గోదాములు లేక పోవడంతో రాష్ట్రంలోని ఫంక్షన్‌హాల్స్‌ని తీసుకుని వినియోగిస్తున్నామని అన్నారు.

-----------------




మహబూబాబాద్ జిల్లా చిన్నవంగర గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

# క్యూఆర్ కోడ్‌తో డబ్బులు గుంజిన దుండగులు

### బగ్గా వైన్స్ పేరుతో ఆన్‌లైన్‌లో మోసం

హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ఆన్‌లైన్‌లో మద్యం అమ్మకాలంటూ సైబర్ నేరగాళ్లు మోసానికి పాల్పడ్డారు. క్యూఆర్ కోడ్‌కు డబ్బు పంపితే మద్యం సరఫరా చేస్తామంటూ మోసం చేశారు. సుల్తాన్ బజార్‌కు చెందిన వ్యక్తికి బగ్గా వైన్స్ పేరిట నకిలీ క్యూఆర్ కోడ్ సృష్టించి పంపించారు. దీంతో అతను తొలుత రూ. 1600 పంపించాడు. ఖరీదైన మద్యం సీసాలు ఉన్నాయంటూ మరోసారి 3 కేవైసీ నంబర్లు దుండగులు పంపించారు. ఆన్‌లైన్ ద్వారా మరోసారి రూ. 92 వేలు పంపాడు బాధితుడు. ఆ తర్వాత మద్యం ఇంటికి రాలేదు. దీంతో అనుమానం వచ్చిన బాధిత వ్యక్తి.. దుండగులు ఫోన్ చేసినా నంబర్‌కు ఫోన్ చేస్తే స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# లాక్‌డౌన్ ఇబ్బందుల కారణంగానే సరుకుల పంపిణీ

### ప్రతి ఒక్కరూ మాస్కులు దరించాల్సిందే
### స్వీయనియంత్రణెళి కరోనాకు మందు: హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సందర్భంగా ఇబ్బంది ఉంది



కాబట్టి ప్రభుత్వం తరుపున ప్రజలకు సరుకులు అందజేస్తున్నామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా మల్లయ్య గార్డెల్‌లో సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాల ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువుల కిట్‌ను హరీష్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మాస్క్ తప్పని సరిగా ధరించాలన్నారు. రోడ్లపై ఉమ్మి వేయవద్దని ప్రజలకు సూచించారు. లాక్ డౌన్ సందర్భంగా ఇబ్బంది ఉంది కావున ప్రభుత్వం తరుపున సరుకులు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ 12 కిలోల బియ్యం, 1500 రూపాయలు ఇస్తున్నామని హరీష్‌రావు తెలిపారు. బ్యాంక్‌లో డిపాజిట్ అయిన డబ్బులను సామాజిక దూరం పాటించి తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. అందరూ ఇళ్లకే పరిమితమై సమాజాన్ని కాపాడేందుకు కృషి చేయాలని హరీష్‌రావు తెలిపారు. కరోనాను తరిమికొట్టేందుకు ముఖానికి అడ్డుగా మాస్క్లేదా చేతి రుమాలు ధరించాలని, లేకపోతే రూ. 500 జరిమానా విధిస్తామని మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేసినా రూ. 500 జరిమానా తప్పదన్నారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వైరస్ కట్టడికి సీఎం కేసీఆర్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కరోనా కట్టడిలో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలని, ఎవరూ ఇళ్లనుంచి బయటకు వెళ్లొద్దని కోరారు. ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమా రు 48 లక్షల ఎకరాల్లో రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. కరోనా కట్టడికి ప్రపంచ దేశాలన్నీ ఒక్కతాటిపై పోరాటం చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ విమర్శలకు దిగుతున్నదని మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పుడు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కరోనా నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను యావత్ భారతదేశం కొనియాడుతుంటే కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.

# ప్రధాని ప్రసంగంపై సింఘ్వీ పెదవి విరుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ప్రధాని ప్రసంగంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. లాక్‌డౌన్ పొడగింపు తప్ప ప్రధాని మోదీ ప్రసంగంలో కొత్త విషయాలు ఏమీ లేవని కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ పేర్కొన్నారు. ఆర్థిక ప్యాకేజీ, పేద, మధ్యతరగతి ప్రజల గురించి ఒక్క ముక్కకూడా మాట్లాడలేదని విమర్శించారు. ప్రజల కోసం, ఆర్థిక రంగానికి చేయూత నివ్వడం కోసం మీరేం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. పైగా ముఖ్యమంత్రులు అడిగిన నిధులపై కూడా ఎటువంటి ప్రకటన చేయలేదని సింఘ్వీ మండిపడ్డారు. ఆర్థిక వేత్తలు, నిపుణుల సలహాలను మోదీ పట్టించుకోవడం లేదని తెల్పిపారు.

# భారత్‌లో 10వేలు దాటిన కరోనా పాజిటివ్ కేసులు




న్యూఢిలీ,భారత్‌లో 10వేలు దాటిన కరోనా పాజిటివ్ కేసుల్లు: భారత్‌లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 10,363కు చేరిందని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. తాజాగా కరోనా హెల్త్‌బులెటిన్‌ను కేంద్రం విడుదల చేసింది. ఇవాళ కొత్తగా 1,211 కరోనా కేసులు నమోదయ్యాయి. గడచిన 24 గంటల్లో కరోనాతో 31 మంది మృతిచెందారు. ప్రస్తుతం 8,988 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు.

మంగళవారం మధ్యాహ్నం వరకు దేశంలో 339 మంది కోవిడ్-19 బారిన పడి చనిపోయారు. కరోనా నుంచి కోలుకొని ఇప్పటి వరకు 1035 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఇవాళ ఒక్కరోజే 117 మంది కరోనా బాధితులు కోలుకున్నారు. వచ్చే 6 వారాలకు సరిపడే టెస్టింగ్ కిట్లు ఉన్నాయని కేంద్రం తెలిపింది. దేశవ్యాప్తంగా 166 ప్రభుత్వ, 70 ప్రైవేట్ ఆస్పత్రుల్లో టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించింది. భారత్‌లో ఇప్పటి వరకు 2,31,902 శాంపిల్స్ టెస్టు చేశామని.. నిన్న ఒక్కరోజే 21,635 నమూనాలను పరీక్షించినట్లు వైద్య ఆరోగ్యశాఖ వివరించింది.

# కొనుగోలు కేంద్రాల్లోనూ సామాజిక దూరం

### అర్బన్ జిల్లాలో మక్కల కొనుగోలు కేంద్రం
### ఉపాధి కూలీలను వ్యవసాయానికి అనుసంధానిస్తాం
### సూచనలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వరంగల్ అర్బన్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో రైతులు సామాజిక దూరం పాటించాలని గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహమ్మారి కరోనాను అడ్డుకోవాలంటే ఇదొక్కటే మార్గమని అన్నారు. రైతులు ఉత్పత్తుల విషయంలో ఆందోళన పడవద్దని ప్రభుత్వం చివరిగింజ వరకూ కొనుగోలుచేస్తుందని హామీ ఇచ్చారు. సోమవారం వరంగల్ అర్బన్‌జిల్లా ఐనవోలు మండలం సింగారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్నిమంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్నరైతులకు మంత్రి ఎర్రబెల్లి మాస్కులను పంపిణీ చేశారు. కరోనా తాజా పరిస్థితులు, ధాన్యం, మొక్కజొన్న దిగుబడులపై కూడా మంత్రి ఎర్రబెల్లి రైతులను అడిగి తెలుసుకున్నారు. అయితే రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కరోనా నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులుతమ పంట కొనుగోలు కోసం ఇచ్చిన కూపన్లను తీసుకుని ఆ సమయంలోనే రావాలని అన్నారు. కరోనా వైరస్ నిర్మూలన జరిగే వరకు ప్రజలు పూర్తి లాక్‌డౌన్ పాటించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలనా విజ్ఞప్తిచేశారు. కూలీలను రైతులతో అనుసంధానం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కూలీలతో రైతాంగానికి తప్పనిసరి పనులంటాయి. ఆయా కూలీలో సగం మాత్రమే రైతు భరించే విధంగా, మిగిలిన సగం కూలీలని ఉపాధి హామీ కింద అందేలా చేయాలని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. రైతులకు సగం కూలీ లాభం కాగా కూలీలకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన మంత్రి మోదీతో మాట్లాడారని అన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేంద్రం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. అలాగే రైతుల నుంచి కొనుగోలుచేస్తున్న ధాన్యం, మొక్కజొన్నలకు మూడు రోజుల్లోనే బిల్లులు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇక వరంగల్‌లో గన్నీబ్యాగుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కూడా సీఎం అంగీకరించారని తెలిపారు. ఉమ్మడి వరంగంల్ జిల్లాలో సోమవారం విస్తృతంగా పర్యటించిన మంత్రి దయాకర్‌రావు ధర్మసాగర్ మండలం మలకపల్లి, ఐనవోలు మండలం సింగారం గ్రామాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అలాగే ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌యార్డు ఎనుమాములలో వడ్డీ రహిత రుణాలకు సంబంధించిన చెక్కులను రైతులకు అందజేశారు. కరోనానేపథ్యంలో కూలీలు పనిలేకుండా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. అలాగే రైతాంగానికి కూడా పంటలు పండించి అమ్ముకునే పరిస్థితి లేక దిక్కుతోచని స్థితిలాపడ్డారు. ప్రస్తుతం ధాన్యం, మక్కల కొనుగోలు ప్రభుత్వమే చేపట్టింది. ఆఖరి గింజ వరకు ప్రభుత్వం రైతుల పంటలను కొనుగోలు చేస్తుందని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు. కొనుగోలుచేసిన ధాన్యాన్ని వ్యయ ప్రయాసాలకోర్చి నిల్వచేస్తున్నామని అన్నారు. గోదాములు లేక పోవడంతో రాష్ట్రంలోని ఫంక్షన్‌హాల్స్‌ని తీసుకుని వినియోగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 90శాతం రేషన్ పంపిణీ పూర్తి

హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తలసాని అన్నారు. రేషన్ పంపిణీ 90 శాతం పూర్తయ్యిందని తెలిపారు గ్రేటర్‌లో లక్షా 80వేల మంది వలస కార్మికులను అన్ని విధాలా ఆదుకున్నామని ఆయన చెప్పారు. ప్రతి రోజూ 95వేల మందికి అన్నపూర్ణ భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలోని అన్ని ఏరియాల్లో స్ప్రే చేస్తున్నామని చెప్పారు.

లాక్‌డౌన్ వేళ నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు.

# గర్భిణులకు ఆహారం అందించిన మంత్రి

సంగారెడ్డి,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సమయంలో గర్భిణులకు ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆర్థికమంత్రి హరీష్ రావు ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా అంగడిపేటలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా 800 మంది గర్భిణులకు అవసరమైన బలవర్థకమైన ఆహారం, గుడ్లు, ఐరన్ ట్యాబెట్లు, మాస్కులు, శానిటైజర్లతో కూడిన కిట్లను అందించారు. గర్భిణులకు సమయానికి ప్రొటీన్ ఫుడ్ అందించాలని, లేనట్లయితే ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు కష్టపడి పనిచేస్తున్నారని, వారికి కూడా కరోనా సోకకుండా ఉండేందుకు కిట్లు అందించామని చెప్పారు.

-------

# రూపాయికే మాస్కు అందచేత

### చౌటుప్పల్ యువకుడి పెద్ద మనసు

యాదాద్రి భువనగిరి,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించి.. మాస్కులు తప్పనిసరి చేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్‌కు చెందిన శ్రవణ్ వినూత్నంగా ముందుకు వచ్చారు. పూర్తి రక్షణ గల మాస్కులు తానే సొంతంగా తయారు చేసి ప్రజా సేవ చేస్తున్న పోలీసులు, వైద్యులు, మున్సిపల్ సిబ్బంది, జర్నలిస్టులకు తన వంతు సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా తన లక్ష్యమేంటో చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రజాసేవ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, పోలీసులకు మాస్కుల కొరత ఉందని తెలుసుకుని సొంతంగా వారం రోజులు కష్టపడి పూర్తి రక్షణగా ఉండే మాస్కులు తయారు చేశాన్నారు. వాటిని తన సొంత ఊరైన చౌటుప్పల్ నుంచి కరోనాపై పోరాటం చేస్తున్న సిబ్బందికి ఇవ్వాలని అనుకున్నానని.. మాస్క్ ఒక్క రూపాయి చొప్పున 500 మాస్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇలాంటి మాస్కలను మరిన్ని తయారు చేసి ప్రజలకు అందజేస్తానని శ్రవణ్ చెప్పారు. ప్రజలంతా ఇంట్లోనే స్వీయ నిర్బంధంగా ఉండి లాక్ డౌన్‌ను విజయవంతం చేయాలని కోరారు. కరోనాకు లాక్‌డౌన్ ఒక్కటే పరిష్కారం అన్నారు. సామాజిక దూరంతో దీనిని పారదోలుతామని అన్నారు.

# గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ 5కోట్ల విరాళం

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కట్టడి కోసం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా రంగంలోకి దిగారు. కరోనా కారణంగా జీవిక కోల్పోయిన ప్రజలకు సహాయం చేసే గివ్ ఇండియా స్వచ్ఛంధ సంస్థకు రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు. అయితే గూగుల్ సంస్థ గతంలో ఈ స్వచ్ఛంధ సంస్థకు ఇంతే మొత్తాన్ని విరాళంగా ప్రకటించగా.. సుందర్ పిచాయ్ వ్యక్తిగత స్థాయిలో ఈ విరాళం అందజేశారు. దీనిపై ఆ సంస్థ పిచాయ్‌కు ట్విటర్ ద్వారా ధన్యవాదాలు తెలిపింది. అసంఘటిత రంగంలోకి వ్యక్తులకు రోజు వారి కూలీలకు ఈ నిధులతో తక్షణ సాయం అందిస్తామని తెలిపింది. ఇక కరోనా కట్టడికోసం గూగుల్ సంస్థ 800 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో దాదాపు 200 కోట్లను స్వచ్ఛంధ సంస్థలకు, చిన్న వ్యాపారాలకు రుణాలందించే ఆర్థిక సంస్థలకు కేటాయించింది. అంతే కాకుండా.. కరోనా అనుమానితులు, వారిని కలిసిన వ్యక్తుల జాడ తెలుసుకునే మార్గాల రూపకల్పన కోసం గుగూల్.. యాపిల్ సంస్థతోనూ జత కట్టింది.

# అంగదుడే నాకు స్ఫూర్తి

### ట్విట్టర్‌లో వెల్లడించిన వీరేంద్ర సెహ్వాగ్

న్యూఢిల్లీ,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): వీరూ అంటే వీరబాదుడే. సెహ్వాగ్ బ్యాటింగ్ స్టయిలే అలాంటిది. ఫుట్‌వర్క్ గురించి అసలు పట్టించుకోడు. బంతి పడగానే దాన్ని బౌండరీకి తరలిస్తాడు. వీరూకు ఫుట్ మూవెంట్ లేదని, అతను గొప్పగా ఆడలేనడని మొదట్లో విమర్శలు వచ్చాయి. కానీ సెహ్వాగ్ మాత్రం తన పంథాను మార్చలేదు. క్రీజ్‌లో నిలుచున్న చోటు నుంచే.. ఎటువంటి బంతి పడినా.. దాన్ని భారీ షాట్ ఆడేవాడు. అయితే తన ట్విట్టర్‌లో వీరూ ఓ పోస్టు పెట్టారు. తన బ్యాటింగ్ ఇన్స్పి రేషన్ గురించి చెప్పాడు. తాను ఎవరి నుంచి ప్రేరణ పొందాడో గుర్తు చేశాడు. హైర్ హిలానా ముష్కిల్ హీ నహీ.. నాముమ్‌కిన్ హై అంటూ కామెంట్ చేశాడు. దానికి అంగద్‌జీ రాక్స్ అంటూ ట్యాగ్ చేశాడు. ఆదివారం రాత్రి రామాయణం సీరియల్ చూసిన వెంటనే.. సెహ్వాగ్ తన ట్విట్టర్‌లో ఈ పోస్టు చేశాడు. సీతను రావణుడు అపహరించిన తర్వాత శ్రీరాముడు లంకకు వెళ్లే ప్రయత్నం చేస్తాడు. అయితే దానికి ముందు అంగధున్ని సంధి కోసం లంకకు పంపిస్తాడు. సంధి కుదరకునేది లేదని లంకేయులు అంగధుడిని తిరస్కరిస్తారు. అప్పుడు తన పాదాన్నిఎవరైనా కదిపితే.. శ్రీరాముడు ఓటమిని అంగీకరించినట్లే అని అంగదుడు అంటాడు. అయితే అంగధుడి పాదాన్ని కదిపేందుకు లంకేయులు ప్రయత్నిస్తారు. కానీ ఇంచు మాత్రం కూడా పాదాన్ని కదపలేకపోతారు. ఓ దశలో రావణాసు రుడే అంగధుడి పాదాన్ని కదిపేందుకు ముందుకు వస్తాడు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.